670) బౌళి

ప॥ మమ్ము జూడ నేమున్నది మావంక నీకేలాభము। కమ్ముక దయదలచి కరుణించుగాక॥

చ॥ శ్రీకాంతుడ నీపాదసేవకులయినవారు। పాకశాసనాదులును బ్రహ్మాదులు।
పైకొని నరుడ నేను బంటగాగ నెంతవాడ। కైకొని నీపుణ్యానకు గాచుటింతేకాక॥

చ॥ నారాయణుడ నిన్ను నమ్మినట్టిదాసులు। నారదాదిసనకసనందాదులు।
వీరిలో నేనెంతవాడ వికటపుజీవుడను। యీరీతి నీమూక గూడి నేలుటింతే కాక॥

చ॥ శ్రీవేంకటేశ నీపై చేరి భక్తిసేసేవారు। కావించి యనంతముఖ్య గరుడాదులు।
దేవ నేనొక్కనీచుడ దీనరక్షకుడవు నీ-। వీవిధ మెంచక మమ్ము నీడేరింతుగాక॥